మళ్లీ మొదలైన బియ్యం దందా!

- ఇన్‌చార్జ్ డీలర్లు ఉండే రేషన్ షాపులన్నీ టీడీపీ సానుభూతిపరులకు అప్పగింత
- చక్రం తిప్పిన ఓ ముఖ్యనేత
- మళ్లీ దర్జాగా దందాకు తెరలేపిన బియ్యం మాఫియా
- బహిరంగంగా వేలి ముద్రలు వేయించు కొని కేజీ రూ.10 ప్రకారం వినియోగదారుల నుంచి కొనుగోలు
- పత్తాలేని అధికారుల పర్యవేక్షణ

ఇక్కడ చిత్రంలో కనిపించే ఏపీ 39 టీఆర్ 3738 మొబైల్ రేషన్ డెలివరీ (ఎండీయూ) వాహనం వద్దేగేరికి సంబంధించినది. ఈ వాహనంలో కేజీ బియ్యం కూడా లేవు. వినియోగదారుల నుంచి వేలిముద్రలు తీసు కొని బియ్యానికి బదులు డబ్బులు ఇస్తున్నారు. కార్డుదారులు తమకు బియ్యం కావాలంటే లేవని, కేజీకి రూ. 10 ప్రకారం డబ్బులు ఇస్తాం తీసుకెళ్లాలని దబాయిస్తున్నారు. దీంతో చేసేదేమిలేక పేదలు నోరు మూసుకొని తీసుకెళ్తున్నారు. అయితే, ఈ దందా ఒక్క వద్దేగేరిలోనే కాదు కర్నూలు నగరంలోని అన్ని ప్రాంతాల్లో బహిరంగంగా కొనసాగు తున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు.



కర్నూలు(సెంట్రల్): కర్నూలు నగరంలో 170 రేషన్ దుకాణాలు ఉన్నాయి. ఆయా షాపులకు నెలకు 17890.75 క్వింటాళ్ల బియ్యం కేటాయిస్తారు. కాగా, వాటిలో 25 షాపులకు రెగ్యులర్ డీలర్లు లేరు. దీంతో వాటిని సమీపంలో ఉన్న వారికి ఇన్‌చార్జ్ ఇచ్చారు. అయితే, ఆ ఇన్‌చార్జి షాపులన్నీ టీడీపీ వారికి కట్టబెట్టేలా ఓ ముఖ్య నేత చక్రం తిప్పినట్లు తెలుస్తోంది. ఆ నేత ఆదేశంతోనే ఇటీవల పౌరసరఫరాలు, విజిలెన్స్ అధికారులు రేషన్ షాపులపై వరుస దాడులు చేశారు. వీరు దాడులు చేసిన షాపులు ఎక్కువభాగం ఇన్‌చార్జ్ డీలర్లు ఉన్నవే. ఆయా షాపుల్లో బియ్యం, బ్యాళ్లు, చక్కర తక్కువగా ఉన్నట్లు గుర్తించి 8 షాపులను సీజ్ చేశారు. 3 ఎండీయూ ఆపరేటర్లను సస్పెండ్ చేశారు. ఇదంతా టీడీపీ అనుచరులకు కట్టబెట్టడం కోసమేనని తెలుస్తోంది.

విజృంభించిన బియ్యం మాఫియా

ఇటీవల మంత్రి టీజీ భరత్ తన పేరు చెప్పుకొని బియ్యం దందా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు మంత్రి కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. దానితోనే అధికారులు దాడులు చేసినట్లు అందరూ అనుకున్నారు. అయితే ఈ క్రమంలో అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఇన్‌చార్జ్ డీలర్‌షిప్‌లన్నీ టీడీపీ సానుభూతిపరులకు దక్కుతుండడం, బియ్యం మాఫియా మళ్లీ చెలరేగడంతో కథ మళ్లీ మొదటికే వచ్చింది. మంత్రి ప్రకటన చేసి పదిరోజులైనా గడవక ముందే ఎండీయూ ఆపరేటర్లు ప్రజల నుంచి దర్జాగా బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. గతంలో కేజీ బియ్యం రూ. 15 వరకు కొనుగోలు చేశారు. అయితే, ప్రస్తుతం రూ.10 నుంచి 12 వరకు మించి ఇవ్వడం లేదు. దీంతో వినియోగదారులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. బియ్యం ఇవ్వకపోగా వారి ఇచ్చింది తీసుకోవాలనడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

అంతా ఒక దాదా కిందకే

గతంలో కర్నూలు నగరంలో పలువురు దాదాలు వినియోగదారుల నుంచి కొనుగోలు చేసిన బియ్యాన్ని తీసుకునే వారు. ప్రస్తుతం కర్నూలు నగరం మొత్తం ఒక్క దాదా కిందకే వచ్చినట్లు తెలుస్తోంది. పాణ్యం వార్డుల పరిధిలో మాత్రం అక్కడ ఆ నియోజకవర్గానికి చెందిన దాదా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం మార్కెట్‌లో బియ్యం ధర తగ్గినందు వల్ల దాదాలు తమ గోదాముల్లో బియ్యాన్ని స్టోర్ చేసుకున్నట్లు తెలుస్తోంది.

స్పష్టంగా కనిపిస్తోన్న పర్యవేక్షణ లోపం

ఇటీవల అధికారులు 8 రేషన్ షాపులను సీజ్ చేయగా, ముగ్గురు ఎండీయూ ఆపరేటర్లను సస్పెండ్ చేయడంతో డీలర్లు, ఆపరేటర్లు గగ్గోలు పెట్టారు. దాడులు జరగవచ్చనే ఆలోచనతో షాపులను మూసుకొనివెళ్లిపోయారు.ఎండీయూ ఆపరేటర్‌లైతే బండి బాగోలేదని, షెడ్‌కు వెళ్లిందని చెప్పి తప్పించుకొని తిరిగారు. అయితే విజిలెన్స్, పౌరసరఫరాల అధికారుల పర్యవేక్షణ ఒక్కసారిగా బంద్ కావడంతో మళ్లీ డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లు బియ్యం వ్యాపారాన్ని మొదలు పెట్టారు. అయితే అక్రమ బియ్యం వ్యాపారంపై నిత్యం పౌరసరఫరాల అధికారులు కన్నేసి ఉంచాల్సి ఉంది. ఎందుకో పట్టించుకోకపోవడంతో బియ్యం దందా కర్నూలు నగరంలో మూడు పువ్వులు..ఆరు కాయలుగా కొనసాగుతోంది.



రేషన్ షాపులపై దాడులు చేస్తున్న పౌరసరఫరాలు, విజిలెన్స్ అధికారులు (ఫైల్)

ఆరోగ్యశ్రీ కోర్డినేటర్‌ను సస్పెండ్ చేయాలి

కర్నూలు(సెంట్రల్): ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్‌ను ముందుగా విధుల నుంచి సస్పెండ్ చేసిన తరువాతే విచారణ చేపట్టాలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మహేంద్రనాయుడు డిమాండ్ చేశారు. శనివారం ఓ ప్రైవేట్ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అతను మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్‌పై తాను చేసిన ఫిర్యాదుపై శ్రీశైలం ప్రాజెక్టు ప్రత్యేక కలెక్టర్‌తో విచారణ చేయిస్తున్నట్లు కలెక్టర్ రంజిత్‌బాషా చెప్పారన్నారు. ఆయన ప్రైవేట్ ఆసుపత్రులతో ఎలా అక్రమాలకు పాల్పడుతున్నారో తనదగ్గర ఆధారాలు ఉన్నాయని, వాటిని విచారణ సమయంలో విచారణాధికారికి అందజేస్తానని చెప్పారు.

రవీంద్రలో ముగిసిన వేడుకలు

కర్నూలు (సిటీ): రవీంద్ర మహిళ ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించిన స్వాగత, వీడ్కోలు వేడుకలు శనివారం ముగిశాయి. ఈ వేడుకలకు కర్నూలుకు చెందిన ఇండియన్ ఐడల్ యువ సంగీత కెరటం సుస్వరం అనిరుధ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కళాశాల రోజులు మంచి అనుభవాలను, ఆలోచనలను కలిగిస్తాయన్నారు. భవిష్యత్తు నిర్ణయించే కాలేజీ చదువును ప్రతి ఒక్కరూ వినియోగించుకుని మంచి స్థానాలకు చేరుకోవాలన్నారు. అనంతరం వేడుకల్లో సీనియర్, జూనియర్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కేతు శ్రీనివాసమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ కె.ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నదిని ఆక్రమించొద్దు



హంద్రీనదిని పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

కర్నూలు(సెంట్రల్): అందం, ఆహ్లాదం పేరుతో పార్కుల కోసం నదులను ఆక్రమించొద్దని సీపీఎం నగర కార్యదర్శి ఎం.రాజశేఖర్ మునిసిపల్ ఉద్యోగులకు సూచించారు. శనివారం ఆనంద్ థియేటర్ సమీపంలో పార్కు కోసం నదిని ఆక్రమించిన ప్రాంతాన్ని పరిశీలించారు. పార్కుల కోసం నదులను ఆక్రమిస్తే వరదలొచ్చిన సమయంలో సమీపంలోని ఇళ్లలోకి నీరు వచ్చి ప్రాణ,ఆస్తి నష్టాలు సంభవించే ప్రమాదం ఉందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని నదుల ఆక్రమణపై వెనక్కి తగ్గకపోతే పోరాటాలకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు ఎస్ఎండీ షరీఫ్, కె.రామకృష్ణ పాల్గొన్నారు.

నూతన ఆలయంలో విగ్రహ ప్రతిష్ట



ప్రతిష్ఠించిన సీతారాముల విగ్రహాలు

కర్నూలు(సెంట్రల్): పవిత్ర తుంగభద్ర నది తీరంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారాముల ఆలయంలో శనివారం సీతారాముల విగ్రహాల ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ, పూర్ణాహుతి కార్యక్రమాలను అర్చకులు ఎంతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం కూష్మాండబలి ప్రదానం, మహా మంగళ హారతి, వేద ఆశీర్వచన పూజలు చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎంపీ టీజీ వెంకటేష్, టీజీ రాజ్యలక్ష్మీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయండి

కర్నూలు(సెంట్రల్): నగరంలోని జాతీయ రహదారి సమీపంలో విష్ణు టౌన్ షిప్‌లో హైటెన్షన్ విద్యుత్ సరఫరా కోసం ఏర్పాటు చేసిన 50 అడుగుల ఎత్తైనా భారీ విద్యుత్ స్తంభాలు ఒరిగి కిందపడే ప్రమాదం ఉందని పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఈ.పుల్లారెడ్డి తెలిపారు. స్తంభాలు కూలిపోయి ప్రాణ,ఆస్తి నష్టాలు సంభవించక ముందే కొత్త స్తంభాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఏప్రిల్, మే మాసాల్లో భారీ ఈదురు గాలులు, వర్షాలు పడే ప్రమాదం ఉండడంతో అధికారులు అప్రమత్తం కావాలని కోరారు. కార్యక్రమంలో పీవీ మధుసూదన్‌రావు, టి.సూర్యనారాయణ, పి.వంశీ పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో పెన్షన్‌కు దూరం

కర్నూలు(అగ్రికల్చర్): విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో పదవీ విరమణ చేసిన ఎన్నో కుటుంబాలు పెన్షన్‌కు దూరమవుతున్నాయని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ... 2022లో పదవీ విరమణ చేసిన ఉద్యోగి మాసూంవలి బతికి ఉన్నా చనిపోయినట్లుగా నిర్ధారించుకొని పెన్షన్ లేకుండా చేశారన్నారు. మరో ఉద్యోగి మరణించి రెండేళ్లయినప్పటికి ఇంతవరకు అధికారులు కుటుంబానికి పెన్షన్ మంజూరు చేయలేదన్నారు. కార్మికుల సమస్యలపై ప్రశ్నిస్తే... అనేక రకాలుగా వేధింపులకు గురి చేస్తున్నారని, ప్రశ్నించిన వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని చెప్పారు. ఈ పద్ధతి సరికాదని, తీరు మార్చుకోకపోతే ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు

బాలానందన్ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఏ గఫూర్

కర్నూలు(సెంట్రల్): సీఐటీయూ జాతీయ మాజీ అధ్యక్షుడు ఇ.బాలానందన్ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని ఆ సంఘం రాష్ట్ర నాయకులు ఎంఏ గఫూర్ పిలుపునిచ్చారు. శనివారం ఎస్ఎస్ ఫంక్షన్ హాలులో సీఐటీయూ ప్రాంతీయ వర్క్‌షాపు నిర్వహించారు. అతిథులు ముందుగా సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సీఐటీయూ జాతీయ మాజీ అధ్యక్షుడు బాలానందన్ శత జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి రాష్ట్ర నాయకులు ఎంఏ గఫూర్, ఓబులు పూల మాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. బాలానందన్ తన జీవితాన్ని కార్మికవర్గం కోసం అంకితం చేశారని కొనియాడారు.ఆయన స్ఫూర్తితో కేంద్రంలోని మోదీ, రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గానికి తీవ్రంగా నష్టం కలిగిస్తున్న జీఓలు 21,31లను రద్దు చేయాలన్నారు. 44 లేబర్ చట్టాల స్థానంలో వచ్చిన 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు పీఎస్ రాధాకృష్ణ, ఎండీ అంజి బాబు పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌కు భద్రత కల్పనలో సర్కారు విఫలం



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మద్దూరు సుభాష్ చంద్రబోస్

కర్నూలు (టౌన్) : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి భద్రత కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మద్దూరు సుభాష్ చంద్రబోస్ ఆరోపించారు. శనివారం సాయంత్రం ఆయన సి.క్యాంపులోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మూడు రోజుల క్రితం శ్రీ సత్యసాయి జిల్లా పాపిరెడ్డి పల్లెలో టీడీపీ నేతలు దారుణంగా చంపేసిన వైఎస్సార్‌సీపీ సానుభూతిపరుల కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి భద్రత కల్పించడంతో ప్రభుత్వ డొల్లతనం స్పష్టంగా కనబడిందన్నారు. కేంద్ర ప్రభుత్వం జగన్ భద్రతపై సమీక్షించాలన్నారు. తమ అధినేత కుటుంబ సభ్యుల పట్ల ఐటీడీపీకి చెందిన నాయకులు అసభ్యకర వ్యాఖ్యలు చేయడం వెనుక కూటమి ప్రభుత్వం ఉందని ఆరోపించారు. మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడుతున్న చేబ్రోలు కిరణ్ లాంటి ఉన్మాదులను జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. ఇక హోంమంత్రి రాష్ట్రంలో పనిచేస్తున్నారా అన్న అనుమానాలు ప్రజల్లో ఉన్నాయన్నారు. ప్రతి రోజు ఏదో ఒక జిల్లాలో మహిళలపై వేధింపులు, హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. ఆయా ఘటనలపై స్పందించడంలో హోంమంత్రి ఘోరంగా వైఫల్యం చెందారన్నారు.

సభ నిర్వహించకపోతే దళితులను అవమానించినట్టే



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌బాబు

కర్నూలు(సెంట్రల్): అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఈనెల 14వ తేదీన కర్నూలులోని ఆయన విగ్రహం దగ్గర ప్రభుత్వం సభ నిర్వహించకపోతే దళితులను అవమానించినట్టేనని మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఎం.సుధాకర్‌బాబు అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..30 సంవత్సరాలుగా అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్, సంజీవయ్య విగ్రహాల దగ్గర సభలను ఏర్పాటు చేసుకొని దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను అక్కడికి వచ్చిన జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులకు చెప్పుకునే వాళ్లమన్నారు. అయితే ఈసారి కూటమి ప్రభుత్వం దళిత సంఘాల మధ్య సయోధ్య లేదనే సాకుతో సభను నిర్వహించకూడదని నిర్ణయం తీసుకోవడంలో అర్థం లేదన్నారు. వెంటనే నిర్ణయాన్ని ఉపసంహరించుకొని సభను నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కోడుమూరు కోర్డినేటర్ అనంతరత్నం మాదిగా, ఎస్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు బతుకన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నాయకల్లు సోమసుందరం, నాయకులు సుధాకర్, ఎద్దుల త్యాగరాజు, మధు పాల్గొన్నారు.

వైభవంగా హనుమాన్ విజయ శోభాయాత్ర

కర్నూలు(సెంట్రల్): హనుమాన్ జయంతి సందర్భంగా నగరంలో నిర్వహించిన విజయ శోభాయాత్ర వైభవంగా సాగింది. భక్తుల ఊరేగింపుతో నగర పురవీధులు పులకించాయి. జై హనుమాన్..జై శ్రీరామ్ నినాదాలతో ఆద్యంతం ఉల్లాస భరితంగా కొనసాగింది. విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో చేపట్టిన శోభాయాత్రలో వేలాదిగా భక్తులు పాల్గొన్నారు. నగరంలోని జమ్మిచెట్టు సమీపంలో ఉన్న లలితాపీఠం నుంచి హనుమాన్ శోభాయాత్ర ప్రారంభమైంది. ఈ యాత్రను ప్రత్యేక పూజలు నిర్వహించి కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, వైఎస్‌ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీమోహన్‌రెడ్డి, వీహెచ్‌పీ తుమ్మకుంట ప్రతాప్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, సందీప్, టీసీ మద్దిలేటి, బజరంగ్‌దళ్ నాయకులు సాయిరామ్, ఈపూరి నాగరాజు, గోవిందరాజులు, గూడూరు గిరిబాబు, తెలుగు భగీరథ, సాయినాథ్, హరికృష్ణ, సురేష్, రాము ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..కర్నూలు నగరం మత సామరస్యానికి ప్రతీక అన్నారు. ఇక్కడ అన్ని కులాలు, మతాలు కలసి మెలసి ఎవరి పండుగలను వారు సంతోషంగా జరుపుకుంటారని పేర్కొన్నారు.



పాతబస్తీలోని జమ్మి చెట్టు నుంచి భక్తజనం మధ్య హనుమాన్ విజయ శోభాయాత్ర



ఊరేగింపులో ఎంపీ బస్తిపాటి నాగరాజు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి తదితరులు

విశ్వభారతిలో సైకియాట్రి జోనల్ సీఎంఈ

కర్నూలు(హాస్పిటల్): నగర శివారులోని పెంచికలపాడులో ఉన్న విశ్వభారతి మెడికల్ కాలేజీలో శనివారం సైకియాట్రి విభాగం ఆధ్వర్యంలో జోనల్ సీఎంఈ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల చైర్మన్ డాక్టర్ డి. కాంతారెడ్డి, ప్రిన్సిపాల్ మునీరుద్దీన్ అహ్మద్, జోనల్ సీఎంఈ సమన్వయకర్త డాక్టర్ నాగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం మానసిక ఆరోగ్య సమస్యలను అంచనా వేయడంలో మానసిక ఆరోగ్యం, శిక్షణ యొక్క ప్రాముఖ్యత గురించి పోస్టు గ్రాడ్యుయేట్లకు డాక్టర్ నాగేశ్వరరావు వివరించారు. మానసిక ఆరోగ్యానికి సంబంధించిన వివిధ అంశాలపై హైదరాబాద్‌లోని నీలోఫర్ హాస్పిటల్ చిన్నపిల్లల మనోరోగ వైద్యుడు రిషికేష్ చర్చించారు. అనంతరం ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మయూరనాథ్‌రెడ్డి, డాక్టర్ శివశంకర్‌రెడ్డి, డాక్టర్ అభిషేక్, సీనియర్ రెసిడెంట్లు పాల్గొని సైకోపాథాలజి, న్యూరోలాజికల్ పరీక్షలు, మానసిక అత్యవసర పరిస్థితులను మేనేజ్ చేయడం తదితర అంశాలపై ప్రసంగించారు.

ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ

కర్నూలు (సిటీ):ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల విద్యార్థులు సత్తాచాటారు. పలువురు అత్యుత్తమ మార్కులు సాధించారు. శ్రీచైతన్య విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు జిల్లాలోనే ఉత్తమ మార్కులు సాధించినట్లు ఆ సంస్థ జూనియర్ కాలేజీల ఏజీఎం మురళీకృష్ణ తెలిపారు. శనివారం ఆ సంస్థకు చెందిన జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులను అభినందించారు. సీనియర్ విభాగం ఎంపీసీలో ఎం.లహరి 991 మార్కులు, ఎం.అఫ్రా సనా 990, బైపీసీలో ఎస్.ఎస్.హర్షితా యాదవ్ 988, ఎం.మౌనిక జాదవ్ 988 మార్కులు సాధించారన్నారు. జూనియర్ ఎంపీసీ విభాగంలో డి.గౌరీ ప్రశాంత్ 466 మార్కులు, జి.లావణ్య 466, ఎస్.దేవ వర్షిణి రెడ్డి 466, జూనియర్ బైపీసీ విభాగంలో కె.భావన 436 మార్కులు, డి.జ్వలిత 436 మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఎంపీసీలో 991 మార్కులకు పైగా ఒకరు, 990కి పైగా ఇద్దరు, 989కి పైగా ముగ్గురు, 988కి పైగా 8 మంది, 950కి పైగా 414 మంది, 900కు పైగా 1039 మంది, బైపీసీ విభాగంలో 988కి పైగా ఇద్దరు, 987కి పైగా ముగ్గురు, 986కి పైగా 8 మంది, 985కి పైగా 10 మంది, 900కు పైగా 262 మంది, జూనియర్ ఎంపీసీలో 466 మార్కులకు పైగా ముగ్గురు, 465కు పైగా 15, 464కు పైగా 29, 460కి పైగా 83, 450కి పైగా 239, 400కి పైగా 1035 మంది, బైపీసీ విభాగంలో 436 మార్కులకు పైగా ఇద్దరు, 435 మార్కులకు పైగా పది మంది, 434కి పైగా 14, 430కి పైగా 46 మంది, 400కి పైగా 263 మంది మార్కులు సాధించారన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో ఆ కాలేజీ డీన్స్ బాలాజీ, సరళ, కల్యాణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో శ్రీచైతన్య కాలేజీల డీన్స్

- ఇంటర్ ఫలితాల్లో నారాయణ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు మంచి ఫలితాలు సాధించినట్లు ఆ కాలేజీ డీజీఎం టి.గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆ కాలేజీలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సీనియర్ ఎంపీసీలో షేక్ జోహ 990 మార్కులు, బి.గోపీనాథ్ 990, పి.హరిణి, 989, బి.స్పందన 989, కె.చరణ్ కుమార్ 989, బైపీసీలో డి.అఖిల 989 , వి.దీపిక 989, యు.శ్రీఅనన్య 988, ఎం.నజ్నీన్ ఫజల్ 988 మార్కులు సాధించారన్నారు. జూనియర్ విభాగం ఎంపీసీలో ఎన్.శివచక్రధర్ 467 మార్కులు, ప్రణతి 466, రూపా పటేల్ 466, బైపీసీలో ఎం.సహేరా 436, జి.సరయు 436, టి.సతీష్ రెడ్డి 435, కె.అభినయ 435 మార్కులు సాధించారన్నారు. వీరితో పాటు చాలామంది అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణులయ్యారన్నారు. కార్యక్రమంలో నారాయణ కాలేజీ డీన్స్ కె.ఆంజనేయరెడ్డి, సి.విశ్వనాథరెడ్డి, డి.వేణుగోపాల్ రెడ్డి, కె.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్స్ సూర్యకుమారి, హవిలా సామ్రాజ్, పి.సుజాత, విజయమోహన్, ఎన్.హారిక, ఎ.సుధాకర్‌రెడ్డి, జి.జయరామిరెడ్డి, సి.సాంబశివారెడ్డి, షేక్ ఖైరున్నిసాబీ, ఎ. సరిత, కె.కృష్ణారెడ్డి, ఎం.రామ్మోహన్ రెడ్డి, సి.సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.



నారాయణ కాలేజీ విద్యార్థులతో డీజీఎం గోవర్ధన్ రెడ్డి, డీన్స్ తదితరులు

- ఎస్ఆర్ జూనియర్ కాలేజీ విద్యార్థులు ఉత్తమ మార్కులతో పాసైనట్లు ఆ కాలేజీ జోనల్ ఇన్‌చార్జ్ టి.రఘువీర్ తెలిపారు. ఆ కాలేజీలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సీనియర్ ఎంపీసీలో పి.నాగమల్లేశ్వరి 987, కె.అమృత 987, ఆర్.రుచిత 984, పి.వైష్ణవి 984, ఎస్.నాగహర్షవర్ధిని 983, కె.కీర్తన రెడ్డి 982, పి.కీర్తి రెడ్డి, 982, సీనియర్ బైపీసీలో కె.అక్షయ 980 మార్కులు సాధించారన్నారు. జూనియర్ ఎంపీసీలో యనగల నిహాల్ ప్రద్యుమ్న సాయి 466 మార్కులు, ఎస్.సురక్షిత 465, బన్నూరు మణితేజ 464, ఎస్‌పీ హరిప్రసాద్ 464, బొగ్గూరు ఆదిత్య 464, ఎస్.జ్యోత్స్న 464, జి.దీప్తి మహి 464, వై.ధరణి 464, బైపీసీలో ఎం.పర్వీన్ 434, డి.లక్ష్మీదేవి 432, ఎం.హర్షిత 432 మార్కులుసాధించారన్నారు.

- గాయత్రి జూనియర్ కాలేజీలకు చెందిన విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో మెరుగైన ఫలితాలు సాధించినట్లు ఆ కాలేజీ ప్రిన్సిపల్స్ వాసు బాబు, రసూల్ తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను శనివరం అభినందించి మాట్లాడారు. సీనియర్ ఎంపీసీలో ఎ.విద్య 986, పి.వైష్ణవి 981, బైపీసీలో డి.ప్రీతి 983, వీపీ గాయత్రి 981, జూనియర్ ఎంపీసీలో ఆర్.గురు శ్రావణి 464, ఆర్.వెంకటనిహారిక 461, సి.రాజేశ్వరి 460, జూనియర్ బైపీసీలో ఎం.కీర్తి 432, జె.పూజిత 432, సనగో షార్ 422 మార్కులు సాధించారన్నారు.



రవీంద్ర కాలేజీ విద్యార్థులతో వ్యవస్థాపకులు జి.పుల్లయ్య

అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన రవీంద్ర

స్థానిక అబ్బాస్ నగర్‌లోని రవీంద్ర, శ్రీకృష్ణ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించినట్లు రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకులు జి.పుల్లయ్య తెలిపారు. ఆ కాలేజీలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయనతో పాటు ఆ విద్యాసంస్థల అకడమిక్ అడ్వైజర్ డాక్టర్ మమతా మోహన్ పాల్గొని ప్రసంగించారు. సీనియర్ ఎంపీసీ విభాగంలో కె.రాజేశ్వరి 992 మార్కులు, షేక్ రుక్సానా బీ 987, షేక్ అఫ్రీన్ 985, బి.శివ మనీషా 983, షేక్ హఫ్సా 982, బైపీసీ విభాగంలో బి.వెన్నెల 986, అర్షియా సుల్తానా 984 మార్కులు సాధించారన్నారు. జూనియర్ ఎంపీసీలో వి.పూజిత 465, జె.సాహితి 465, కె.హారిక 464, పి.సుహానా 464, ఎం.హసిని 463, ఎ.పావని 463, టి.హర్షిత 463, బైపీసీ విభాగంలో షేక్ అయేషా సదాఫ్ 429, కె.అక్సా మద్యా 425, కె.హిమశ్రీ 421, ఎస్.షాజియా 421 మార్కులు సాధించారన్నారు. అభినందన కార్యక్రమంలో రవీంద్ర విద్యాసంస్థల చైర్మన్ జీవీఎం మోహన్ కుమార్, వైస్ చైర్మన్ జి.వంశీధర్, కళాశాలల సమన్వయకర్త సురేంద్రనాథ్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న గాయత్రి కాలేజీ ప్రిన్సిపాల్స్ వాసుబాబు, రసూల్



అత్యుత్తమ మార్కులతో పాసైన విద్యార్థులతో ఎస్ఆర్ కాలేజీ జోనల్ ఇన్‌చార్జి టి.రఘువీర్

- మోషన్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో విజయభేరి మోగించినట్లు ఆ కాలేజీ ప్రిన్సిపాల్ అంజద్ ఖాన్ తెలిపారు. ఆ కాలేజీలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. జూనియర్ ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఎంపీసీలో కె.కీర్తన 464 మార్కులు, ఎం.తేజష్ 464, బి.ఆదిత్య 464, బైపీసీలో పి.జినాత్ అమన్ 434 మార్కులు, సీనియర్ ఇంటర్ ఎంపీసీలో బి.రాగకీర్తన 981, బైపీసీలో సీహెచ్ సాదృశ్య 988 మార్కులు సాధించారన్నారు.



సీహెచ్ సాదృశ్య, బి.రాగకీర్తన

సత్తాచాటిన ప్రభుత్వ కాలేజీల విద్యార్థులు

కర్నూలు (సిటీ): ఇంటర్మీడియట్ ఫలితాల్లో నగరంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు చెందిన విద్యార్థులు విజయభేరి మోగించారు. ప్రభుత్వ జూనియర్ (టౌన్‌మోడల్) కళాశాలలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆర్ఐఓ గురువయ్య శెట్టి, డీవీఈఓ పరమేశ్వర్‌రెడ్డి పాల్గొని ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ సుంకన్న మాట్లాడుతూ కాలేజీకి చెందిన బండి పావని ఎంపీసీ గ్రూప్‌లో 986 మార్కులు సాధించారన్నారు. అదే విధంగా వారితో పాటు లలితా రాణి 977, కె.జ్యోత్స్న 970, బైపీసీలో డి.నందిని 980, రేణువిజయ 978, సీఈసీలో కళ్యాణ్ 901 మార్కులు సాధించారన్నారు.

- బి.క్యాంప్‌లోని ప్రభుత్వ ఒకేషనల్ కాలేజీకి చెందిన విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించినట్లు ఆ కాలేజి ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్ తెలిపారు. ఫస్టియర్‌లో 245 మంది పరీక్షలకు హాజరు కాగా 173 మంది ఉత్తీర్ణులయ్యారని, సెకండియర్‌లో 183 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 1 46 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. ఇందులో సీఎస్సీ గ్రూప్‌కు చెందిన ఎస్.కేదార్‌నాథ్‌రెడ్డి 982 మార్కులు, ఎంపీహెచ్‌డబ్ల్యూ గ్రూప్‌లో జయలక్ష్మి 964 మార్కులు, ఓఏ గ్రూప్‌లో అభిషేక్ బాబు 955, ఎంఎల్‌టీలో మహమ్మద్ అన్సర్ 950, సీజీటీ గ్రూప్‌లో రోజా 955, ఫస్టియర్‌లో ఎంపీహెచ్‌డబ్ల్యూలో సుజాత 480, ఈఈటీ గ్రూప్‌లో మొల్ల షారుక్ 478 మార్కులు సాధించారన్నారు.
- కేవీఆర్ జూనియర్ బాలికల కాలేజీలో అత్యధిక మంది ఉత్తీర్ణులైనట్లు ఆ కాలేజీ ప్రిన్సిపాల్ లాలప్ప తెలిపారు. ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఎస్.సన అసఫియా 968, లోకేశ్వరి 953, ఐశ్వర్య 887, జీవై రోజా 910, ఎస్.గౌసియా 937, జి.జయంతి 939, మేఘన 940, ప్రీతి 951, రాజేశ్వరి 958, జూనియర్ విభాగంలో జి.చరిత 455, అఫ్రీన్ 415, యాషీరా 441, పి.హుమిద 420, బీకే బాల త్రిపుర 436, వెంకటలక్ష్మి 427 మార్కులు సాధించారన్నారు.



ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో ఆర్ఐఓ గురువయ్య శెట్టి, డీవీఈఓ పరమేశ్వరరెడ్డి